

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 15 జూలై 2024 9 పేజీలు


# రైతు భరోసాపై కౌలు రైతుల కోటి ఆశలు..!!





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భూమిలేని నిరుపేద రైతులైన కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షగానే మిగులుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించే పథకాలు అందక ప్రకృతి కన్నెర్ర చేస్తే దుఃఖమే మిగిలి అధోగతి పాలవుతున్నారు. ప్రభుత్వ పథకాలన్నీ పట్టాదారులకే దక్కుతున్నాయి. ప్రభుత్వాలు ప్రకటించే హామీలు పట్టాదారులైన రైతులకే లబ్ధి చేకూరుస్తున్నాయి. కౌలు రైతులకు కనీసం గుర్తింపు లేక ఆర్థిక సాయం చేసేవారు లేక ఉత్తీ చేతులే మిగులుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం అందజేసే పంట రుణాలు అందక, బీమా పథకం వర్తించక వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. మునుపెన్నడూ లేనంతగా కౌలు ధరలు పెరగడంతోపాటు ఈసారి వర్షా బావ పరిస్థితులతో పెట్టుబడులు అధికంగా పెరిగాయి. రైతు బీమా, రైతుబంధు పథకాలు రాయితీ పరికరాలు ,విత్తనాలు వీరికి అందడం లేదు. అధికారంలోకి వస్తే కౌలు రైతులకు సైతం ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన వాగ్దానంపై ముఖ్యంగా రైతు భరోసా పై రాష్ట్రంలోని కౌలు రైతులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. 2లో..

- కౌలు రైతులం.. జర కనికరించండి
- రుణాలు లేవు.. బీమా రాదు..
- ప్రభుత్వ పథకాలన్నీ పట్టా దారులకే.
- మండలంలో 2500 మంది కౌలు రైతులు..

## ఘనంగా శాకంబరీ ఉత్సవాలు

- ఆలుగడ్డలు, కరివేపాకు మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** 2లో..



## కరీంనగర్‌ను అద్దంలా తీర్చిదిద్దుతా

- అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తా
- కరీంనగర్ అభివృద్ధిపై మంత్రి పొన్నం, ఎమ్మెల్యే గంగులతోనూ కలిసి చర్చిస్తా
- స్మార్ట్ సిటీ కింద మిగిలిన నిధులు త్వరలోనే మంజూరు చేయిస్తా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిపై ప్రణాళిక రూపొందించండి... కరీంనగర్ ను అద్దంలా తీర్చిదిద్దుతా..అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తా కరీంనగర్ అభివృద్ధిపై మంత్రి పొన్నం, ఎమ్మెల్యే గంగులతోనూ కలిసి చర్చిస్తా...స్మార్ట్ సిటీ కింద మిగిలిన నిధులు త్వరలోనే మంజూరు చేయిస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.కరీంనగర్లో స్మార్ట్ సిటీ మిషన్ పొడిగింపు సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపే కార్పొరేటర్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను సన్మానించారు. మాజీ డిప్యూటీ మేయర్లు గుగ్గిళ్ల రమేశ్, అబ్బాస్ షమీ సహా 30 మందికిపైగా కార్పొరేటర్లు హాజరై బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తో తమకున్న అనుబంధాన్ని పలువురు కార్పొరేటర్లు గుర్తు చేసుకున్నారు. కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన నేపథ్యంలో బండి సంజయ్ పడిన కష్టాలను, చేసిన పోరాటాలను ప్రస్తావించారు. తమతో కలిసి (మిగతా 2లో)








సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



కేకే మహేందర్ రెడ్డి

కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ

# రైతు భరోసాపై కౌలు రైతుల కోటి ఆశలు..!!

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 25 వందల మంది కౌలు రైతులున్నారు. వీరు రెండు మూడు ఎకరాల నుండి 10 ఎకరాల వరకు కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేస్తారు. ఒక్కొక్క ఎకరాకు సుమారు రూ. 15 వేల నుండి 20వేల వరకు కౌలు చెల్లిస్తూ దానికి తోడు పెట్టుబడి కోసం మరో రూ 30 వేలు అదనంగా వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి భూమిని సాగు చేస్తున్నారు. నిత్యం వ్యవసాయ పనుల్లో కుటుంబ సభ్యులంతా మునిగితేలి ఆరుగాలం కష్టపడి శ్రమిస్తే ప్రకృతి వైపరీత్యాలకు మద్దతు ధరలు లభించగా తీవ్రంగా నష్టపోయి అప్పుల కోరల్లో ఇరుకుంటున్నారు. పెరిగిన ఎరువుల ధరలు, భూమి కౌలు ధరలు చెల్లించని పరిస్థితుల్లో ఉన్నారు. గ్రామాల్లో వేలాది ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. మండలంలో ఎకరా వరకు ఉన్న కౌలు రైతులు సుమారు 25 వందల మంది రైతులు ఉన్నట్లు అధికారులు అంచనా. మొత్తానికి భూమిలేని వాళ్ల కూడా కౌలు రైతులు ఉన్నారు.

**- కౌలు రైతులను పట్టించుకోరెం..**

ప్రభుత్వాలు అందరికీ ఏదో రూపకంగా సాయం చేస్తున్నా మా కౌలు రైతులపై కనికరం చూపకపోవడం ఏంటని వాపోతున్నారు. గతంలో కౌలు రైతులను యూనిటీగా చేసి పెట్టుబడి సాయాన్ని బ్యాంకుల ద్వారా అందిస్తామన్నారు. అది కూడా ఆచరణకు నోచుకోలేదు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తుందని,ప్రకృతిపై ఆధారపడి కష్టించి జీవిస్తున్న మాపై కనీసం ఈ ఏడాదైనా కౌలు రైతులకు పంట పెట్టుబడి సాయం అందించాలని ఆపన్న హస్తాలతో కోరుతున్నారు.

## ప్రభుత్వం రైతు భరోసా అందించి ఆదుకోవాలి.

**జునుమాల రాజయ్య, కౌలు రైతు, (గంగారం)**



మాకు కనీసం ఎకరం భూమి కూడా లేదు, కౌలుకు తీసుకొని వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నాము. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైన ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీసం ఈ ఏడాది నుండైనా పట్టాదారులకు అందిస్తున్నట్లు రైతు భరోసా,రైతు బీమా, రైతు బంధు, ఎరువులు, విత్తనాలు, పనిముట్లు సబ్సిడీలో అందించి ఆదుకోవాలి.

## అప్పు తీర్చేది ఎట్లా..

**-కట్ల కవిత, కౌలు రైతు (మొట్లపల్లి)**



పట్టాదారులకు అందిస్తున్నట్లు ఎరువులు విత్తనాలతో పాటు రుణాలు, రైతు భరోసా పథకం కౌలు రైతులకు వర్తింప చేసి ఆదుకోవాలి. ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశాము. స్వశక్తి మహిళా సంఘం నుంచి రూ 2 లక్షలు అప్పు తీసుకుని పెట్టుబడులు పెట్టాము. వర్షా బావ పరిస్థితుల వల్ల రెండు మూడు దఫాలుగా విత్తనాలు నాటాము. పంట ఏం వస్తుందో తెలియదు అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

# కరీంనగర్ ను అద్దంలా తీర్చిదిద్దుతా

**(మొదటి పేజి తరువాయి)**

కార్పొరేటర్ గా పనిచేసిన సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగడం గర్వకారణమన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ గడువును కేంద్రం పొడిగించినందుకు కార్పొరేటర్లంతా బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంతో మాట్లాడి కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్.. 'కరీంనగర్ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది. అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత నాది.' అని హామీ ఇచ్చారు. జన్మనిచ్చి నన్ను ఇంత వాడిని చేసిన కరీంనగర్ ను అద్భుతంగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకునేందుకు కసితో పనిచేస్తున్నట్లు చెప్పారు... ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం, కార్పొరేటర్ల సహకారంతో నా మార్క్ ఏందో చూపిస్తా. కార్పొరేషన్ ను వదిలే ప్రసక్తే లేదు. అన్ని విధాలా అభివృద్ధి చేస్తా. పేరు కోసం పనిచేయడం లేదు. నాకు జన్మనిచ్చిన ఈ గడ్డ కోసం కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని అన్నారు.గతంలో అమ్రుత్ 1 కింద 132 కోట్లు వచ్చాయి. అందులో కేంద్రం వాటా రూ.66 కోట్లు. ఆ నిధులవల్లనే నిరంతరం నీళ్లు ఇవ్వగలుగుతున్నాం. ఈ మధ్య అమ్రుత్ 2 కింద మరో 147 కోట్లు మంజూరైతే. కేంద్రం తన వాటా కింద 73.5 కోట్లను ఇప్పటికే విడుదల చేసింది. స్మార్ట్ సిటీ మిషన్ కింద మొత్తం 934 కోట్లు మంజూరైతే.... అందులో 765 కోట్లు ఇప్పటికే వచ్చాయి. ఇంకా 176 కోట్లు రావాల్సి ఉంది. అందులో స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ కింద 100 కోట్లదాకా రావాలి. కేంద్రం నుండి 70 కోట్లు వస్తాయి. కేంద్రం నుండి ఆ నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది అన్నారు. మీకు ఇంకో 7 నెలల పదవీ కాలం ఉంది. కష్టపడి పనిచేయండి. మళ్లీ అందరూ గెలవాలని కోరుకుంటున్నా. ఎన్నికలప్పుడు మాత్రం నా పార్టీ(నవ్వుతూ) గెలవాలనుకుని పనిచేస్తా. కోపాన్ని వీడండి. గొడవలకు తావివ్వకుండా కలిసి పనిచేయండి. మీరు నవ్వుతూ అందరితో ఐక్యంగా ఉంటూ పనిచేయండి. కసురుకుంటే మంచి ఫలితం రాదు.. తప్పకుండా కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి క్రుషి చేయండి. నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది. అభివృద్ధి చేసే బాధ్యత నాది అని అన్నారు.మేయర్ నన్ను ఇటీవల కలిసి కార్పొరేషన్ అభివృద్ధి కోసం అద్భుతమైన ప్రణాళికను మా ముందుంచారు. వాటి అమలు కోసం క్రుషి చేస్తా... బహుశా రాబోయే జనరల్ బాడీ చివరి సమావేశం కాదు.. పేరు కోసమో, మీడియా కోసమో కాకుండా ప్రజల కోసం చర్చించండి. ప్రణాళిక రూపొందించండి. ప్రజలకు మంచి మెసేజ్ వెళ్లేలా మాట్లాడండి. ఆ ప్రణాళిక అమలు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లను కలిసి చర్చిస్తా. నిధులు తీసుకొచ్చే బాధ్యత మాది అని అన్నారు.

# బహుజనులు రాజ్యాన్ని ఏలాలి...

**- ప్రజాస్వామ్య వాదుల సభలో అద్దంకి దయాకర్**

**సూర్య మెట్‌పల్లి:-**



అగ్రవర్ణాల తో సమానంగా బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు, ముఖ్యంగా మహిళలు రాజకీయంలో రాణించి రానున్న రోజుల్లో రాజ్యాధికారాన్ని చేపట్టాలని అద్దంకి దయాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జై భీమ్ సోల్జర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాస్వామ్య వాదుల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత దేశంలో గతంలో బడుగు బలహీన వర్గాలకు ఓటు హక్కు ఉండేది కాదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించారని. ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక్క ఎస్సీ లకు మాత్రమే స్వంతం కాదని ఆయన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అందరికీ చెందిన వ్యక్తి అన్నారు. బహుజనులు రాజకీయంలో ఎదగకపోవడం తో అగ్రవర్ణాలు రాజ్యాన్ని ఏలుతున్నారని. బహుజను లు ఇంకా అగ్రవర్ణ నాయకుల దగ్గర అడుక్కునే స్థాయిలో ఉన్నారని. అడుక్కునే స్థాయిలో ఉండకుండా శాసించే స్థాయిలో ఉండాలంటే బహుజనులు రాజకీయంలో ఎదిగి రానున్న రోజుల్లో రాజ్యాధికారాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. బహుజనులు రాజులుగా ఉండాలంటే ఛత్రపతి శివాజీ మహారాజు ను ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారం చేపట్టేందుకు పోరాటం చేయాలన్నారు.బీసీ లకు సపోర్ట్ గా నిజమైన అంబేద్కర్, పూలే వాదులు నిలవాలని బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విధంగా ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలన్నారు. అప్పుడే అంబేద్కర్ ఒక్క జాతికే అంకితం అనే భావన వారి మనసులో నుండి పోతుందన్నారు. మహిళలు రాజకీయంలో వెనకబడ్డారని అధికారంలో వాట కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నాగమణి, బత్తుల నరేష్, రెంజర్ల రాజేష్, పేట అశోక్, మేకల తుకారాం, బత్తుల భరత్, అడ్వకేట్ శేఖర్, నీరేటి శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శాకంబరీ ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా ఆదివారం అమ్మవారిని ఆలుగడ్డలు, కరివేపాకు మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కార్పోరేటర్ వంగల శ్రీధేవి, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.



# ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

**సూర్య, ఇల్లందకుంట**

హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఐత ప్రకాష్ రెడ్డిని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**సూర్య,చందుర్తి**

సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చందుర్తి సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు, ఆదివారం సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు చికెన్ బిర్యాని అందజేశారు, విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం టీ, స్నాక్స్ అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పలువురు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్.

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని పలువురు కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కదుర్ల నర్సయ్య ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. అలాగే ఆలూర్ గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్ తండ్రి నారాయణ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను, అలాగ్టే సింగరావుపేట గ్రామ మాజీ వార్డు సభ్యులు మారంపల్లి నర్సు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించారు.వీరి వెంట పాక్స్ చైర్మన్ దీటి రాజీ రెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్,సురేందర్ రెడ్డి,లాల్ చావుల రాజన్న,మల్లారెడ్డి,ముకీద్,తిరుపతిగౌడ్,రాజన్న,గంగాధర్,జీవ రత్నం,మోహన్ రావు,శ్రీనివాస్,బాపు రావు,రాంచందర్ రావు,రవి,మల్లేష్, దేవయ్య, తదితరులు ఉన్నారు.



# జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలి పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస వైద్య సదుపాయం పేద ప్రజలకు అందుబాటులో లేదన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జాండీస్ తదితర వైరల్ వ్యాధులు ప్రబలి ప్రతి కుటుంబంలో జ్వర పీడితులు ఉన్నారని వారికి వైద్యం అందించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వైద్యం పడకేయడం మూలంగా ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులు వెళ్తున్నారని, ఇదే అదనగా చేసుకొని ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు రోగుల నుండి ఇష్టం వచ్చినట్లు ఫీజులు గుంజుతున్నారన్నారు. రక్త పరీక్షల పేరుతో రోగుల రక్తం తాగుతున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజులు నియంత్రించాల్సిన అధికారులు ఆ వైపుగా కన్నెత్తి చూడడం లేదన్నారు. బస్తీ దావాఖానాలు పనిచేయడం లేదని వెంటనే బస్తీ దవాఖానాలు తెరిచి పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా రోగులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి బస్తీలో బస్తీ



దవాఖాన ఏర్పాటుచేసి రోగులకు సేవలు అందించాలని కోరారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా సిబ్బందిని నియమించాలని, మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. దోమల నివారణకు ప్రతి గల్లీలో ప్రతి వీధిలో పాగింగ్ మిషన్తో స్ప్రే చేయాలని, కాళీ స్థలాల్లో నీటినిల్వలు లేకుండా శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి అన్ని రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

## కరీంనగర్ పోలీస్ కళాబృందాన్ని పునః ప్రారంభించండి....!

**- కరీంనగర్ సిపికి విజ్ఞప్తి- గోనెల సమ్మన్న ముదిరాజ్**

**సూర్య, వీణవంక**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గత 24 సంవత్సరాల క్రితం అప్పటి ఎస్పీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ చైతన్య కళాబృందం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలో తిరిగి సమాజంలో జరుగుతున్న చెడు సంఘటనలపై పాటలు పాడుతూ, నాటికలు వేస్తూ నృత్య రూపాలతో ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యపరిచారని, గత కొద్దిరోజులుగా కరీంనగర్ పోలీస్ కళాబృందాన్ని నిలిపివేశారని, తిరిగి పున ప్రారంభించాలని తెలంగాణ ముదిరాజ్ జెఏసి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు, కవి, గాయకులు, గోనెల సమ్మన్న ముదిరాజ్ జిల్లా సిపి ని కోరారు. ఇంతకు ముందు ఉన్న ఎస్పీ, సిపి లు గ్రామ గ్రామాలలో పోలీస్ కళాబృందం చే అవగాహన కార్యక్రమాలతో ప్రజలలో చైతన్యం కల్పించారని, ఎన్నికలప్పుడు ఎన్నికల పైన అవగాహన కల్పిస్తూ సామాజిక రుగ్మతల పైన, ప్రతి ఆదివారం మానేరు డ్యామ్ పైన సాంస్కృతిక కార్యక్రమాలతో సందర్శకులను అలరించి ఆహ్లాద పరిచేవారని పేర్కొన్నారు. పల్లెల్లో అవగాహన లోపం వల్ల యువత డ్రగ్స్, మత్తుమందు, మాదక ద్రవ్యాలకు, త్రాగుడుకు బానిసలై చెడుదారుల్లోకి వెళ్లి నేరాలకు పాల్పడుతున్నారని, గ్రామాలలో కన్న తల్లితండ్రులకు కడుపుకింత తిండి పెట్టకుండా కన్నవారిని మర్చిపోతున్న వాళ్లను నాటికల ద్వారా చైతన్యపరిచేవారని అన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇప్పుడున్న ప్రస్తుత కరీంనగర్ సిపి మరల పోలీస్ కళాబృందాన్ని పునః ప్రారంభించి పోలీస్ కళాబృందం ఆట, పాట, మాట, నాటికలతో పల్లెల్లో, పట్టణాలలో, పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను, విద్యార్థిని, విద్యార్థులను చైతన్య పరచాలని, సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలను తగ్గించే దిశగా పోలీస్ కళాబృందాన్ని మరల పునః ప్రారంభించాలని జిల్లా సిపి ని కోరారు.

## హుజురాబాద్ వాసి వికాస్ కు సీఏ లో సీటు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన సముద్రాల వికాస్ చార్టెడ్ అకౌంటెన్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీటు పొందారు. హుజురాబాద్ పట్టణంలోని పాత మార్కెట్ కు చెందిన సముద్రాల వేణుగోపాల్ - రమాదేవి ల కుమారుడు వికాస్ కు సిఏ లో సీటు పొందడం పట్ల హుజురాబాద్ ఆర్యవైశ్య సంఘం నాయకులు గంగిశెట్టి రఘు, గంగిశెట్టి రాజు, గంగారాం మాజీ సర్పంచ్ నరహరి తిరుపతి రెడ్డి, హైదరాబాద్ ఇన్ఫార్ సాఫ్ట్ వేర్ కంపెనీ హెడ్ గంగిశెట్టి రాఘవేందర్, ఎన్ఆర్ఐ లు పసుల రమేష్, నాగమల్ల శ్రీనివాస్, కుడికాల పుండరీకం, రాథోడ్ అనుపమ, గొట్టిముక్కుల అనిత, భూపతి శ్రీనివాస్, కందుకూరి రమేష్ బాబు, ఎస్.బి.ఐ మేనేజర్ లింగాపురం చంద్రశేఖర్, పిఆర్టీయు నేత రావుల్కార్ వెంకటేష్, డిఈఈ బండారు సత్యనారాయణ, ఏఈ షఫీ, కాయిత జితేందర్ రెడ్డి, పోతిరెడ్డి రవీందర్, కంది మమత, వేముల సుజాత, పెండోట జ్యోతి, గోగుల కరంవీర్, బొమ్మకంటి మురళీధర్, కొల్లూరి అనిల్ కుమార్, దేవోజుల శ్రీనివాస్, కటకం రాజు, ముద్రగడ ప్రవీణ్ కుమార్, పొన్నోజు సంతోష్ కుమార్, సనత్ కుమార్, రాజా శ్రీనివాస్, భూపతి శ్రీనివాస్, రఘునాయకుల శ్రీలత, కరిమెళ్ల మాధవి, చిలుక శ్రీదేవి, నెర్సు జగన్ మోహన్, బంధం శ్రీనివాస్, స్థానికులు అకినపల్లి అనిల్ కుమార్, గోలి సురేష్, కొమురవెల్లి శ్రీనివాస్, యాడ్మన్ జర్నలిస్ట్ వల్లూరి వేణుమాధవ్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసి సన్మానించిన ఇంటర్ క్లాస్మేట్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్లోని సైన్స్ వింగ్ కళాశాలలో తనతో పాటు చదివిన ఇంటర్ క్లాస్మేట్స్ ఆదివారం ఒక ప్రైవేట్ హెూటల్లో కలిసి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇవాళ ఇంటర్ క్లాస్మేట్స్ అందర్నీ కలుసుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు మీ క్లాస్మేట్స్ అయిన నేను కేంద్ర మంత్రిగా సేవలందించే అవకాశం రావడం మీ అందరికీ ప్రేరణ ఆనందం కలిగించే విషయమని అన్నారు విజయం అనేది ఇతరులకు సహాయం చేయడంలో సమాజానికి చేయడంలో ఉంటుం దని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు . త్వరలో సైన్స్ వింగ్ ఇంటర్ క్లాస్మేట్స్ జరిపే ఆత్మీయ సమ్మేళనానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిని రావలసిందిగా మిత్రులు ఆహ్వానించారు దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని సన్మానించిన తన ఇంటర్ క్లాస్మేట్స్ లో దాసరి రాజన్ బాబు జాలి శ్రీనివాస్ రెడ్డి గర్శకుర్తి నరసయ్య నాగభూషణం దాసిన శ్రీనివాస్ బాబు బంధం మల్లారెడ్డి వసంత రెడ్డి సిరిసిల్ల వాసు కార్పొరేటర్లు నాంపల్లి శ్రీనివాస్ గందె మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం

**సూర్య సైదాపూర్**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 10వ తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియాను వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు మల్లినాథ్ శాస్త్రి, నరసయ్య,సత్యనారాయణ, లక్ష్మణ్, సుధాకర్,పూర్వ విద్యార్థులు ముత్యాల మల్లేష్ యాదవ్,రాజశేఖర్,రాజు,కిరణ్ కుమార్,సంతోష్,రమేష్,సతీష్, సుమన్, బాలకృష్ణ, సంజీవ్,శివ,శ్రీనివాస్, కల్పనా, మమత, హరిత, రజిత, మౌనిక, అనుష, జీవిత,భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ పొన్నం రవిచంద్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బెంగుళూరు సుచిత్ర ఫిలిం సొసైటీ లో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశంలో సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ గా కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ పొన్నం రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు FFSSR కార్యదర్శి బి. ఎస్. ఎస్. ప్రకాష్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ప్రకాశ్ రెడ్డి ఎన్నిక పత్రాన్ని రవిచంద్ర కు అందించారు. గత మూడేళ్ళుగా సౌత్ రీజియన్ అసిస్టెంట్ కార్యదర్శిగా వున్న రవిచంద్ర కొన్నేళ్లుగా ఫిల్మ్ సొసైటీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ, అనేక సినీ వ్యాసాలు రాస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ గా, ఫిల్మ్ క్రిటిక్ గా సూపరిచితులైన రవిచంద్ర రాసిన 'ప్రస్థానం' సినీ గ్రంధము ఉత్తమ సినిమా గ్రంథంగా ఎంపికయి నంది అవార్డు సొంతం చేసుకుంది. దాదాపు పదికి పైగా డాక్యుమెంటరీ లు నిర్మించిన రవిచంద్ర బాలీవుడ్ నటులు పైడి జైరాజ్ పై రూపొందించిన డాక్యుమెంటరీ పలు ఇంటర్నేషనల్ వేదికలపై ప్రదర్శించబడి ఆరు అవార్డులను అందుకోగా, ఇటీవలనే వచ్చిన 'సర్దార్ సర్వాయి పాపన్న' డాక్యుమెంటరీ పలువురి ప్రశంశలు పొందింది. రవిచంద్ర ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎంపిక కావడం పట్ల కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి కె. లక్ష్మి గౌతమ్ తో పాటు సంస్థ సభ్యులు, ఫిల్మ్ క్రిటిక్ హెచ్. రమేష్ బాబు, పి. వి. రామ్మోహన రాయుడు, పి. ఎస్. రవీంద్ర, అక్షరయాన్ అద్యక్షురాలు అయినంపూడి శ్రీలక్ష్మి, అన్నవరం దేవేందర్, మాడిశెట్టి గోపాల్, గాజోజు నాగభూషణం, కందుకూరి అంజయ్య, నంది శ్రీనివాస్, గాజుల రవీందర్, కె ఎస్ ఆనంతాచార్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## డాక్టర్ ప్రవీణ్ కు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**



వైద్య రంగంలో సేవలందిస్తున్న సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ అంకతి ప్రవీణ్ ను హుజురాబాద్ పట్టణంలో ఆదివారం పెరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోతరాజు, పెరిక సంఘం అధ్యక్షులు మీస రమేష్, కార్యదర్శి అంకతి శ్రీనివాస్, ఆకుల వెంకటరాజం, భారత రజనీకాంత్, ముక్కెర కనకయ్య, సందెల వెంకన్న, ఉగ్గే పరమేశ్వర్, పెట్టం కుమారస్వామి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన యుప్ టివి అధినేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన రాయిశెట్టి భూదమ్మ, కొండ్రా కాంతమ్మ, గెల్లు ప్రదీప్, ఐత రాజమని, దాసారపు కనకమ్మ ల కుటుంబాలను ఆదివారం యుప్ టివి అధినేత పాడి ఉదయ నందన్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన అబ్దుల్ షకీల్ ఇటీవల మరణించగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, మాడుగురి సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి రెడ్డి, అమృత ప్రభాకర్, సమిండ్ల ప్రకాష్, మంతెన శ్రీధర్, దసారపు లోకేష్, చందు, అశోక్, వొరేం అఖిల్, తాళ్లపెల్లి కుమారస్వామి, పొస్తం కుమార్, సిరిగిరి శేఖర్, కోరే రాకేష్, మహంకల్లి రాజు, హరీష్, ధన్ రాజ్, తోట్ల రాకేష్, మధు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ ఉద్యోగి మృతి

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి రొంటాల వైకుంఠం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్ మారేపల్లి సుశీల, సొల్లు బాబు, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి, ఇమ్మడి దయాకర్, వేల్పుల రత్నం, పల్కల ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, మట్టేడ ప్రకాష్, ఎర్ర రవీందర్, రామగిరి అంకూస్, వేల్పుల ప్రభాకర్, ఇల్లందుల సమ్మయ్య, రాం రాజేశ్వర్, మిడిదొడ్డి సుధాకర్, తాళ్లపల్లి అమరేందర్ గౌడ్, నమిండ్ల రవీందర్, బొడ్డు ఐలయ్య, బొరగాల మొగిళి, రేణిగుంట్ల సందీప్, గాజుల సంపత్, మొలుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ బాధ్యత పోలీసులదే

**-సీనియర్ సిటిజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

వృద్ధుల ప్రాణ,ఆస్తి సంరక్షణ బాధ్యత పోలీసులదేనని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు న్యాయవాది హరి ఆశోక్ కుమార్ అన్నారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ రక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తల్లిదం డ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ,రక్షణ చట్టం సెక్షన్ 21, నియమావళి 21(2) ప్రకారం వృద్ధుల ప్రాణ,ఆస్తి సంరక్షణ బాధ్యత



పోలీసులదే నని,నియమావళి 21(2)(5) ప్రకారం సీనియర్ సిటీజేన్స్ నుండి ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధించిన పోలీసు అధికారులు సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకుంటారన్నారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుంటే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో కు ఫిర్యాదు చేయాలన్నారు.సెక్షన్ 24 ప్రకారం ఆర్డీవోకు 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే అధికారముందని ,ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులకు ప్రేమతో సేవలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,కోశాధికారి వెల్ము ల ప్రకాష్ రావు,ప్రతినిధులు నారాయణ, సత్యనారాయణసీనియర్ న్యాయవాది సతీష్ రాజ్,సింగం గంగాధర్,పబ్బా శివానందం, జిల్లా,డివిజన్,మండల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని వివేకానంద హై స్కూల్ కు చెందిన 1992-93 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం స్థానిక వాసవి గార్డెన్స్ లో ఆదివారం ఉల్లాసంగా సాగింది. 31 సంవత్సరాల తర్వాత మిత్రులు ఒకే చోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ కారణాలతో మృతిచెందిన గురువులు, తోటి మిత్రుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. గురువులను శాలువలు, పూల బొకేలతో సన్మానించారు. అనంతరం విందు ఆరగించి స్వీట్లు పంచుకుని, ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు.

## సీజనల్ వ్యధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య మేడిపల్లి**



వాతావరణ మార్పుల వల్ల సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల ఆదివారం రోజు అవగాహన కల్పిస్తూ భీమారం మండల కేంద్రంలో డెంగ్యూ కేసు నమోదు అయిన కారణంగా వైద్యాధికారులు ప్రతి ఇంటిని తిరిగి పరిశీలించారు.నీటి నిల్వలను తొలగించి డెంగీ,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.జ్వరం వస్తే అశ్రద్ధ చేయవద్దని,మేడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త పరీక్షలు చేయించుకొని తగిన మందులు వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ శ్రీనివాస్,మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్ర,ఆవారి శ్రీధర్,సబ్ యూనియన్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి,హెల్త్ అసిస్టెంట్ సుశీల, సుమలత,రాధ,ఏ ఎన్ ఎం సంధ్య,లావణ్య,ఆశలు పాల్గొన్నారు.

## ఆగస్టులో రెడ్డి జన సంక్షేమ సంఘం ఎన్నికలు

**సూర్య జగిత్యాల**

రెడ్డి జన సంక్షేమ సంఘం, జగిత్యాల కార్యవర్గ సమావేశం అధ్యక్షులు డాక్టర్ ఎడమల శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాలలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొని జిల్లావ్యాప్తంగా రెడ్డి సోదరులకు నూతన సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించారు. ఆగస్టు 4 న సర్వసభ్య సమావేశం నిర్వహించి ,ఆగస్టు 30న ఎన్నికల నిర్వహించాలని కార్యవర్గము నిర్ణయించారు. కావున జగిత్యాల జిల్లా రెడ్డి సోదరులందరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. సభ్యత్వం కొరకు కోశాధికారి కన్నవేని మల్లారెడ్డి 9440 384523 ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముస్కు రాంగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాటిపల్లి గంగారెడ్డి, కొప్పెర వెంకటరెడ్డి, కాలాగిరి బాబు రెడ్డి , కొంగరి చిన్నారెడ్డి , ముస్కు నిశాంత్ రెడ్డి, కొయ్యడి రవీందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బద్దం లింగారెడ్డి, సంజీవ రెడ్డి, బేతి ప్రభాకర్ రెడ్డి, ఎడమల వరలక్ష్మి, ఊట్కూరి సునంద, నాగిరెడ్డి భారతి లు పాల్గొన్నారు

## పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఎండపల్లి**

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అపూర్వంగా ఘనంగా నిర్వహించారు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, 20 సంవత్సరాల తరువాత తమను పిలిపించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు , గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,రామ స్వామి,యాదగిరి,రవీందర్, మల్లేశం, బంగారయ్య, భీమ్ రెడ్డి,లక్ష్మి రాజం,వసంత, శోభ రాణి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్సీఈఆర్టీ కామన్ ఎంట్రన్స్‌లో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన జగిత్యాల విద్యార్థి.

**సూర్య జగిత్యాల**



నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వారు నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలో భాగంగా ఆర్ఐఈ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో తెలంగాణ రాష్ట్ర స్థాయి స్టేట్ సెకండ్ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో తెలంగాణలో ప్రథమ స్థానం సంపాదించాడు. జగిత్యాల పట్టణం లో శ్రీరామ్ నగర్ కు చెందిన బదే మనోజ్. జగిత్యాల జ్యోతి హై స్కూల్ లో పదవ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తిచేసి అనంతరం బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సంపాదించాడు. ట్రిపుల్ ఐటీ లో ఎంపీసీ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మనోజ్ తదుపరి ఇంజనీరింగ్ వైపు వెళ్లడానికి ఆసక్తి లేకపోవడంతో, విద్యా బోధన పై ఉన్న ఆసక్తితో ఎన్.సి.ఈ.ఆర్.టి వారి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆర్.ఐ.ఈ (రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్) వారు జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షకు దరఖాస్తు చేసుకుని మన రీజనల్ (కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, పాండిచ్చేరి, లక్ష ద్వీప్) లో మైసూర్ లో నిర్వహించే పోటీ పరీక్షకు హాజరయ్యి తెలంగాణ రాష్ట్రం లోని ఏడు సీట్లకు గాను ఓపెన్ కేటగిరీ లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో తెలంగాణ లో మొదటి ర్యాంకు సాధించాడు. చిన్ననాటి నుంచి బాగా కష్టపడి చదవడం అలవాటు చేసుకున్న మనోజ్ తండ్రి బదే అనీల్ యాదవ్ అటుకుల బట్టీ లో పని చేస్తుంటాడు. తల్లి సత్య బీడీ కార్మికురాలు. వీరు చాలా కష్టపడుతూ పిల్లలని చదివిస్తున్నారు. చిన్ననాటి నుంచే చదువులో ముందుండే మనోజ్ ఉత్తమ ర్యాంకు సాధించడంతో పలువురు అభినందిస్తున్నారు.

## అర్జున్ పిల్లల హాస్పిటల్ ఉచిత శిబిరానికి అనూహ్య స్పందన

**సూర్య గొల్లపల్లి**

గొల్లపల్లి మండలంలోని శంకర్ రావుపేట ఆదివారం రోజున గ్రామ పంచాయితీ ఆవరణలో జగిత్యాల గొల్లపెల్లి రోడ్డులో గల అర్జున్ పిల్లల హాస్పిటల్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యమైన స్పందన లభించింది. పిల్లల వైద్య నిపుణులు డా. అర్జున్ దాదాపుగా 100 మంది పలు సమస్యలున్న పిల్లలను చూసి పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగింది. శంకర్ రావుపేట, మల్లన్నపేట్, పరిసర గ్రామాల నుంచి కూడా పిల్లలను తీసుకొని వచ్చి పిల్లల డాక్టర్ కి చూపించుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నిరుపేద పిల్లలకు వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో అర్జున్ పిల్లల వైద్య నిపుణులు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని డా. అర్జున్ తెలిపారు. పిల్లలకు సంబంధించిన అత్యాధునిక వైద్యా సదుపాయాలతో జగిత్యాలలో గోల్లపెల్లి రోడ్డుకు అర్జున్ పిల్లల హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. పిల్లలకు అనారోగ్య పరంగా ఎప్పుడైనా సమస్య వచ్చినప్పుడు తనను సంప్రదించవచ్చని డా. అర్జున్ అన్నారు. శంకర్ రావుపేట గ్రామంలో అర్జున్ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేసినందుకు శంకర్ రావుపేట గ్రామ నాయకులు, గ్రామీణ వైద్యులు, ప్రజలు డా.అర్జున్ ని సన్మానించి హాస్పిటల్ మేనేజ్మెంట్ మధు, హాస్పిటల్ సిబ్బంది రఫీ, సంపత్ కుమార్, వంశీ, ప్రసన్న, సాయి, రాజులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రావుపేట గ్రామీణ వైద్యులు రాజమౌళి, రమేష్, తిరుమల్, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు



## వైభవంగా బోనాల సందడి

**3సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని సాయిరాం నగర్ కాలనీ వాసులు ఆదివారం రోజున అంగరంగ వైభవంగా ఆషాడ మాసం పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, కందుకూరి నాగరాజు, బోనగిరి దేవయ్య, శోభ, జ్యోతి, సంధ్య, వర తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్**

**సూర్య జగిత్యాల**




జగిత్యాల పట్టణంలో నెల కొన్న సమస్యలు పరిష్కరి ంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల పట్టణ శాఖ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో పేరుకుపోయిన సమస్యల పట్ల నాయకులు అధికారుల దృష్టికి అలాగే అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. పట్టణంలో డబల్ బెడ్రూంల నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదని అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు పట్టాలిచ్చి ఎన్ని కలకు ముందు ప్రజలను సంతోషపరిచి ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తక్షణమే డబల్ బెడ్ రూమ్లను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖల కార్యదర్శులు ప్రజా సంఘం నాయకులు , ఎండి ముక్రం, శ్రీ గాద దేవదాస్, కోరు కంటి శ్రీనివాస్, తోట రమేష్, సంషేర్, పద్మ, వెన్న మహేష్ పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రిని కలిసిన వేములవాడ ఎమ్మెల్యే

**సూర్య మేడిపల్లి**



బిలో ఒల్టేజ్,ఓవర్ లోడ్ కారణంగా రైతులకు,ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ల అప్ గ్రేడ్, నూతన సబ్ స్టేషన్ల మంజూరు కోరుతూ ఆదివారం రోజు ఉపముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క ను హైదారాబాద్ లోని జ్యోతిరావు పూలే ప్రజాభవన్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిశారు.మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామం 33/11కేవీ సబ్ స్టేషన్ ను 132/11కేవీ సబ్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేయాలని,భీమారం మండల కేంద్రంలో33/11కేవీ సబ్ స్టేషన్ ను మంజూరి చేయాలని కోరారు.ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 15 జూలై 2024 5


# పీఎం విశ్వకర్మ రుణాల కోసం ఎదురుచూపులు

## - కార్యదర్శి వేలిముద్ర అప్డేట్ కాక...

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన పలువురికి ప్రధానమంత్రి విశ్వకర్మ రుణాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ రుణాలు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలో రత్నాపూర్ గ్రామంలోని సుమారు 15 మంది విశ్వబ్రాహ్మణులు (వడ్రంగి కులస్తులు) పీఎం విశ్వకర్మ రుణం కు దరఖాస్తు చేసుకున్నారు. జనవరి నెలలో దరఖాస్తు చేసుకొని రుణాల కోసం ఎదురుచూస్తున్నారు.కాగా ఈ రుణాలు ఇవ్వాలంటే గ్రామ పంచాయతీ సెక్రటరీ వేలిముద్ర (థంబ్) వేసి అప్డేట్ చేయవలసి



ఉంటుంది. రత్నాపూర్ పంచాయతీ కార్యదర్శి ఫిబ్రవరిలో మెటర్నటీ లీవ్ పెట్టుకుని, ఈనెల మొదటి వారంలో విధులలో చేరింది. గతంలో ఇక్కడికి డిప్యూటేషన్ పై వచ్చిన సెక్రటరీ కి వేరే గ్రామం లో పనిచేస్తూ ఉండడం వలన, ఇక్కడ వేలిముద్ర అప్డేట్ కాలేదు. ప్రస్తుతం విధులలో చేరిన సెక్రటరీ వేలిముద్ర అప్డేట్ కోసం కంప్యూటరైజ్డ్ చేయగా, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం, డీపీఓ కార్యాలయం నుంచి రాష్ట్ర, కేంద్ర కార్యాలయాలకు అప్డేట్ కోసం పంపించడం జరిగింది. ఇక అప్పటినుండి కార్యదర్శి వేలిముద్ర అప్డేట్ కాకపోవడంతో, వీరి దరఖాస్తులు ముందుకు సాగడం లేదు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రధానమంత్రి విశ్వకర్మ రుణాలు అందినాయి. మాకు ఈ దుస్థితి ఏమిటని రత్నాపూర్ విశ్వకర్మ నాయకులు కలికోట రాజయ్య, కలికోట జనార్దన్, రామగిరి రాజు, కలికోట భూమయ్య, కలికోట రాకేష్ తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి వీరికి రుణాలు వచ్చే విధంగా సహకరించాలని తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కోరారు.

# భూపెల్లి జ్యోతికి భారతీయ నారి శక్తి అవార్డు ప్రధానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దాసరి పల్లెకు చెందిన భూపెల్లి జ్యోతి కి భారతీయ నారి శక్తి అవార్డు ప్రదానం చేశారు. వివిధ రంగాలలో సేవలందిస్తున్న సామాజిక సేవకులకు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో, శనివారం రాత్రి హైదరాబాద్ కింగ్ కోటి, తిలక్ రోడ్ బొంగుల కుంట లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో గౌరవ డాక్టరేట్ అవార్డుతోపాటు జాతీయ స్థాయి అవార్డులను అందించడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం, దాసరి పల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకురాలు, మహిళల స్వయం ఉపాధి రంగంలో చేయూత అందిస్తున్న భూ పెల్లి జ్యోతి కి భారతీయ నారిశక్తి అవార్డును, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ అండ్ చైర్మన్, డాక్టర్ లయన్ ఆకుల రమేష్, సంస్థ ముఖ్య సలహాదారులు. గూడూరు చెన్నారెడ్డి, తెలంగాణ ప్రజా సంఘాల అధ్యక్షులు పెంట భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి డా, సునీత,తో పాటు,డా, నారాయణ నాయక్,రామదేవి,బాసని శ్రీనివాస్, గణేష్ స్వామి,భూమనాథం,రాగిశేటి రమేష్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ లో ఘనంగా పీరిల పండుగ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం ఘనంగా పీరిల పండుగ ఉత్సవాలు జరిగాయి. హిందూ-ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా నిలిచే మొహరం పండుగ ఉత్సవాలు



రత్నాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు. డప్పులతో పీరిలను పట్టుకొని ఊరిలో ఊరేగించారు. భక్తులు పీరిలకు పూలమాలలు వేసి పూజించారు. ఈ వేడుకలలో తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు. నిర్వాహకులు కెక్కర్ల రాములు, ధర్ముల సంజీవ్ కుమార్, లింగాల వినోద్, ధర్ముల వీరయ్య, ఉడుత మల్లయ్య,కండే గట్టయ్య, బండి సాయికుమార్, సాగర్ల శ్రీకాంత్, కెక్కర్ల శివకుమార్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల సమ్మయ్య, ఎండీ. ఫజల్, ఎండీ.రహీం,బెజ్జాల సుందర్, ఉడుత అనిల్, కండె సుమంత్, మన్నల రాజు, ముదుసు దీపక్, బెజ్జల ప్రకాష్, రేగల్ల కుమార్, ఉడుత అలిబాబు, కోడారి కుమార్, బేజ్జల రాజేందర్, మన్నాల వెంకటేష్ పాల్గొన్నారు.

# బహుళ తరగతి బోధనతోనే సత్ఫలితాలు సాధ్యం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో బహుళ తరగతి బోధనతోనే పాఠశాల పిల్లల్లో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని, ఫలితంగా వారు సత్ఫలితాలు సాధిస్తారని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. ఆది వారం ఆయన ఊషన్నపల్లి గ్రామంలో విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ (విఈ ఆర్)లో 15 సంవత్సరాలలోపు బాలబాలికల వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పిల్లల తల్లిదండ్రులు లేవనెత్తిన అనేక సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అంకితభావం, విశేష బోధనానుభవం ఉన్న క్వాలిఫైడ్ టీచర్లున్నారని, వారి సేవలను పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకో వాలన్నారు. ప్రైవేట్ పాఠశా లల్లో ఏమీ లేదని, పిల్లల తల్లిదండ్రులు వాటిపై మోజు విడనాడాలని, వేలాది రూపా యల డబ్బును వృథా చేసుకోకూడదని ఆయన సూచించారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటి మన ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపైనా ఉందన్నారు. ఊషన్న పల్లి గ్రామంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, పిల్లల తల్లిదం డ్రులు, ప్రజలందరూ కలిసి ఒక నిర్ణయం తీసుకొని, గ్రామంలోని పిల్లలం దరినీ ఊష న్న పల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పిం చా లని ఈర్ల సమ్మయ్య కోరారు.

# ముదిరాజ్ లను బీసీ ఏ లో చేర్చాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ లో చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మత్స్య సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ పదవి ముదిరాజ్ లకే ఇవ్వాలని, మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మత్స్య సహకార సంఘాల ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ. వెయ్యి కోట్లు నిధులు విడుదల చేయాలని, రాజకీయంగా పదవుల పంపకాల్లో ముదిరాజ్ లకు జనాభా ప్రాతిపదికన కేటాయించాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, రాగినేడు, చీకురాయి సొసైటీ అధ్యక్షులు గుర్రాల లింగయ్య, పిడుగు రవి, ముదిరాజ్ అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షుడు గరిగంటి నరసింహరాజు, తీగల ధర్మపురి, కందుల రాజేందర్, పాల్గొన్నారు.

# మాస్ జిల్లా అధ్యక్షునిగా నరేష్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మహనీయుల ఆశయ సాధన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా అంబాల నరేష్ ను నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం తెలిపారు. ఈమేరకు పెద్దపల్లిలో ఆదివారం నరేష్ కు నియామక పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీల ఐక్యతతో సంఘం సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ప్రచారం చేసి బహుజనుల ఐక్యత కోసం పని చేయాలని నరేష్ కు సూచించారు. తన నియామకానికి సహకరించిన కైలాసంకు నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం పెర్క రాజేశం, కండె కరుణాకర్, వద్దేపల్లి ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఎంపీడీవో శ్రీనివాస్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని దేవునిపల్లి, రాఘవాపూర్ గ్రామాలలో శాని టేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాటా ్లడుతూ వర్షాకాలం లో పనులను సక్రమంగా నిర్వహించాలని, డ్రైనేజ్ లో చెత్త నిల్వ లేకుండా చూడాలని నీరు నిల్వఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని మురికికాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోచమ్మ బోనాలు

## - పోచమ్మ బోనాల్లో పాల్గొన్న కౌన్సిలర్ బొంకూరి భాగ్య లక్ష్మి సన్ని

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణంలోని విద్యానగర్ లో ప్రజలు బోనాలను ఘనంగా నిర్వహి ంచారు.ఆదివారం 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సన్ని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రజ లు సుఖంగా సంతోషంగా ఉండాలని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు బొంకూరి సురేందర్ సన్ని, విద్యానగర్ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బొంకూరి సతీష్(సోను), గాజర్ల అమర్, కుక్క మహేష్, కుక్క వంశీ, పెరిక లడ్డు పాల్గోన్నారు .

# మూడు మండలాల్లో నేడు పర్యటించనున్న మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేడు (సోమవారం) మూడు మండలాల్లో పర్యటించనున్నారు. మంథని మున్సిపాలిటిలో ఉద యం 8-00 గంటలకు - అమృత్ - 2 పథకం కింద కేంద్ర, రాష్ట్ర నిధులు రూ.12 కోట్ల 10లక్షలతో మంథని పోచమ్మ వాడ వద్ద రూ.8 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ తో పాటు 25 కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9-30 గంటలకు మంథని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. రామగిరి మండలం లో ఉదయం 12 గంటలకు రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సింగరేణి నిధులతో రూ.4.16 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో, పన్నూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల భవన ప్రారంభోత్సవ%శీ%లో మంత్రి పాల్గొంటారు. కమాన్ పూర్ మండలం లో మధ్యాహ్నం 01.00 గంటకు పెద్దపెల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్లకొండ అనిల్ గౌడ్ (జెమినీ) తండ్రి కీర్తిశేషులు వడ్లకొండ కొమురయ్య గౌడ్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

# గంజాయి విక్రయదారుడు అరెస్ట్

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ లో గంజాయి సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు నుండి 271 గ్రాముల గంజాయిని సుల్తానాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే చంద్రపూర్ నుండి గంజాయి తీసుకువచ్చి వివిధ ప్రాంతాలలో సరఫరా చేస్తున్న వ్యక్తిని ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేయగా పట్టుకున్నారు. పట్టణంలోని పూసాల రోడ్డులో స్కూటిపై అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు స్కూటిని తనిఖీ చేయగా గంజాయి లభించినట్లు, పంచనామా చేసి నిందితుని వద్ద రైల్వే టికెట్, బస్సు టికెట్, మొబైల్ ఫోన్, బైక్, 271 గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయికల్ పై వివక్షత చూపుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.

## - బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు,నాయకుల విమర్శ

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం పట్టణం పై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివక్షత చూపుతున్నారని రాయికల్ పట్టణ కౌన్సిలర్లు నాయకులు ఆరోపించారు.రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు,నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత ఎనిమిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లు రాయికల్ పట్టణానికి ఎలాంటి నిధులు కేటాయించాలేరని,ప్రస్తుతం పురపాలక సంఘం సిబ్బంది కి నెలసరి జీతాలు చెల్లించే పరిస్థితి లేక పోవడం ప్రభుత్వ అసమర్ధతకు తార్కాణం అన్నారు.సిలెండర్ సబ్సిడీ ,కరెంట్ బిల్లు మాపి ప్రజలకు అందడం లేదని,రాయికల్ ప్రజల పై ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లు కక్ష్య కట్టారని,ఎప్పుడు జగిత్యాల అభివృద్ధి కోసం పోటీపడుతున్న జీవన్ రెడ్డి,సంజయ్ లు రాయికల్ పట్టణ,మండల అభివృద్ధి గూర్చి



మాట్లాడక పోవడం తగదని అన్నారు.ఎప్పుడు జగిత్యాల నూక పెల్లి డబుల్ బెడ్ రూమ్ ల అభివృద్ధి కోసం అనే ఎమ్మెల్యే సంజయ్ కుమార్,రాయికల్ డబుల్ బెడ్ రూమ్ స్లాబ్ లు పోసి మరిచి పోయి, పట్టించుకోక పోవడంతో,గత పద మూడు సంవత్సరాలుగా అరవై మంది లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారని తెలుసుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగిత్యాల అభివృద్ధి గూర్చి మాట్లాడే కాంగ్రెస్ ఇద్దరు పెద్దలు,వచ్చే నియోజకవర్గ పునర్విభజనలో జగిత్యాల నియోజకవర్గంలో రాయికల్ మండలం ఉండదు అని ముందస్తు గానే గ్రహించి,రాయికల్ అభివృద్ధి నిధులు మంజూరు చెయ్యడం లేదా అని ప్రశ్నించారు.గతంలో మూడునెలల్లో నిర్మాణం చేస్తా అని చెప్పిన పురపాలక సంఘ భవనం, నిధుల లేమి గుత్తేదారు జాప్యంతో నిర్మాణం ఆగిపోయి నత్తనడకన సాగుతుంది అని,కాంగ్రెస్ కండువాలు కప్పడం పై ఉన్న దృష్టి అభివృద్ధి పై ఎమ్మెల్యే కు లేకపోవడం బాధాకరం అని అన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల యధా విధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.రేషన్ కార్డులు లేక అనేక మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మంజూరు చేసి అర్హులైన కోట్లాది ప్రజలకు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన పథకాలన్ని అమలు చెయ్యాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ కౌన్సిలర్ లు మ్యాకల కాంత రావు,తురగ శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్, మారంపల్లి సాయి కుమార్,నాయకులు ఎలిగేటి అనిల్ కుమార్,శ్రీరాముల సత్యనారాయణ, పెండేల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న హై కోర్ట్ న్యాయమూర్తి

**సూర్య, బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ ఆదివారం కుటుంబ సమేతంగా వచ్చి భీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికిన పిదప అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి శ్రీ స్వామివారి శేషవస్త్రం ఇచ్చి సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు పెద్ద సంతోష్ కుమారా చార్యులు , చిన్న సంతోష్ కుమారా చార్యులు , మధుసూదనా చార్యులు, హేమంత్ కుమారా చార్యులు పాల్గొన్నారు.



### బేగంపేట్ లో బోనాల పాట చిత్రీకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని ఎల్లమ్మ గుడి దగ్గర కందునుల వెంకటేశ్వర్లు సారధ్యంలో ఎస్వీఎస్ మ్యూజిక్ బాక్స్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో బోనాల పాట షూటింగ్ పూజ కార్యక్రమాన్ని తెలంగాణ యూట్యూబ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్ ,పసులేటి సదయ్య, సదుల శ్రీనివాస్ , అడప మహేష్ పూజ చేసి అనంతరం మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణలోని జానపద కళాకారులకు మంచి అవకాశాలు వస్తూ , యూట్యూబ్ ద్వారా జీవనోపాధి పొందాలని మనస్ఫూర్తిగా కోరుతూ షూటింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రచయిత మూల శంకర్,సింగర్ సౌమ్య రాగం,%ఋాా% దాసరి తిరుపతి, మెయిన్ లీడ్ లో బిట్టు,అమ్మవారి గెటప్ లో డాక్టర్ శరణ్య యాదవ్ నటించగా ,డ్యాన్స్ మాస్టర్ శేఖర్ వైరస్ రూపొందించిన నృత్యాలు అలరించాయి. రాబోయే రోజుల్లో రామగిరి ఖిల్లా ప్రాంతంలో అనేక షూటింగ్ జరిగి, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలని కోరుతూ గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.

### ఆదివరహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సహజ సిద్దంగా వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరహస్వామి దేవస్థానంలో స్వామి వారి దర్శనం కోసం ఆదివారం పెద్ద సంఖ్యలో భక్త జనులు తరలివచ్చారు. ఈ రోజు పలువురు భక్తులు తమ మొక్కులు ప్రకారంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

### గల్ఫ్ బాధిత, పలువురు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ.

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో ఇటీవల విదేశంలో మరణించిన తునికి శేఖర్ గల్ఫ్ బాధిత కుటుంబాన్ని కరీంనగర్ పట్టబదులే ఎమ్మెల్సీ టీజీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా గల్ఫ్ లో మృతి చెందిన శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.అలాగే గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్,తోపారపు రవి అనే వ్యక్తులు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాద ంలో గాయాల పాలు కాగా వారినీ,వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.వీరి వెంట గ్రామ నాయకులు చింతలపల్లి గంగారెడ్డి, గ్రామ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా పోచమ్మ తల్లి కి బోనాల మహోత్సవం.

**సూర్య,రాయికల్**



డప్పు చప్పుల మధ్య,జమడిక మోత ల నడుమ ద్యావతి పూజరుల నృత్య పాటల మధ్య గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాల మహోత్సవం ఆది వారం ఘనంగా జరిగింది.రాయికల్ పట్టణంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో బోనాల కార్యక్రమం కన్నుల పండుగ గా నిర్వహించారు.మార్కండేయ దేవాలయం నుండి గాంధీ విగ్రహం,బస్టాండ్ మీదుగా పోచమ్మ గుడి వరకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలి వచ్చి అమ్మ వారికి బోనాలు సమర్పించారు. సుమారు 200 మంది మహిళలు బోనాలతో అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భోగ శ్రావణి , మున్సిపల్ చైర్పర్సన్ మోర హనుమాన్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ద్యావతి పూజారులు చేసిన విన్యా సాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పద్మశాలి యువ జన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సేవా సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వ నాథం,ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ,ఎలిగేటి నరసయ్య,సింగని సతీష్, ఎలిగేటి సతీష్,అనుముల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్,అష్టమవాడ పెద్దలు, కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు,శ్రీరాముల సువర్ణ,ఎలిగేటి లతిక, మ్యాకల అనురాధ, అస్తమవాడ పెద్దలు, మహిళలు,కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రేచపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, జగిత్యాల**



సారంగాపూర్ మండలం రేచపల్లిలో జగిత్యాల పట్టణానికి చెందిన సాయి స్వాస్థ్య వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జైపాల్ రెడ్డి గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరం ఉన్న వారికి వారి దగ్గర అందుబాటులో ఉన్న మందులు అందించారు.సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స కు జగిత్యాల లోని ఆసుపత్రి కి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఇబ్రహీం, తిరుపతి రెడ్డి ,గంగాధర్, బేర మహేష్ ,లక్ష్మిరెడ్డి ,బేర కొమురయ్య శ్రీకాంత్ ,మాజీ జడ్పీటీసీ భూక్య సరళ ,రాజేశం,శ్రీహరి, మల్లికార్జున్, సురేష్, వేణు ,సంజీవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణం కు చెందిన ఆర్యవైశ్య సంఘం పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కొత్తపేట గ్రామంలో వనభోజనం మహో త్సవం ,గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మహిళలు గోరింటాకు పెట్టుకుని,గోరింటాకు విశిష్టతను అందరికీ తెలియజెప్పారు.అనంతరం ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూంగాయల రవి,ప్రధాన కార్యదర్శి గరిపెల్లి శ్రీనివాస్,కోశాధికారి పల్లెర్ల పవన్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని పెద్దమ్మ దేవాలయంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ప్రకాశం రోడ్ కార్యవర్గాన్ని ఎన్నుకునట్లు ఎన్నికల అధికారులు పాతర్ల సత్య నారాయణ, గుండవేణి గోపి లు తెలిపారు.ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా అల్వాల శంకర్, ఉపాధ్యక్షుడిగా పోగుల రమేష్,కార్యదర్శి పోగుల లింగమూర్తి, కోశాధికారి కలాల అనిల్ లను కుల సంఘ నాయకులు ఏనుకున్నట్లు వారు పేర్కొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుడు బుర్ర రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పెరమండ్ల గంగయ్య గౌడ్,యువజన సంఘం అధ్యక్షులు బొడిగె గంగరాజు, గౌరవ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ , చేపూరి సత్యనారాయణ, బొడిగె ప్రవీణ్, బుర్ర హరీష్, బొడిగె శ్రీనివాస్, బొడిగె సాయి కృష్ణ, బొడిగె శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ట్రాక్టర్ బావిలో పడ్డ డ్రైవర్ మృతి

**సూర్య వేములవాడ**



వేములవాడ గ్రామీణ మండలం నూకలమర్రి గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు బావిలో ట్రాక్టర్ పడి డ్రైవర్ మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కైర శేఖర్(28) ట్రాక్టర్ తోలుతూ, వ్యవసాయం చేస్తు జీవిస్తున్నాడు. గ్రామానికి చెందిన -భూమయ్య పొలంలో దున్నేందుకు ఆదివారం వెళ్లాడు. దున్నుతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి పొలాన్ని ఆనుకుని ఉన్న వ్యవసాయబావిలో పడిపోయి నీటిలో మునిగింది. శేఖర్ అక్కడక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్, చనిపోయిన వ్యక్తిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేశారు. మృతుడికి భార్య మౌనిక, నెలరోజుల వయస్సు ఉన్న కొడుకు, మరొ కొడుకు శ్రేయాన్స్ ఉన్నారు. బావి వద్దకు పెద్ద ఎత్తున గ్రామస్తులు చేరుకున్నారు. శేఖర్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

### శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్స్ సొసైటీ పోచమ్మ బోనాలు

**సూర్య వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్స్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బద్ది పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ బోనాల కార్యక్రమంలో అధ్యక్షులు బోగోజి ఆంజనేయులు చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి, వేములవాడ రూరల్ మండలం అధ్యక్షులు చందన రవీందర్ చారి, సంఘం ప్రధాన కార్యదర్శి స్థంభంపల్లి శ్రీధర్ చారి, కోశాధికారి వేములవాడ ఆంజనేయ చారి, గౌరవ అధ్యక్షులు దర్శనాల రాములు ల్, కొత్తపల్లి శ్రీనివాస్, వేములవాడ దుర్గయ్య ల్, సంకోజి రామలింగం ల్, దర్శనాల రాజు, శంకరయ్య, వేములవాడ వీరాచారి, కంచర్ల తిరుపతి, స్తంభంపల్లి వెంకటస్వామి, వెంకటచారి సనుగుల నాగభూషణం, సనుగుల రాజు, చందనం సత్తయ్య, ఆంజనేయులు, కంచర్ల రమేష్, సతీష్, నర్సింగ్రోజు రవి, కరుణాకర్, సంఘం నాయకులు పాల్గొన్నారు.





ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
సోమవారం 15 జూలై 2024 7


# ప్రేమలో విఫలమై యువకుడి బలవన్మరణం...

**- ప్రేమ వ్యవహారంలో కొట్టడం వల్లే శ్రీనాథ్ ఆత్మహత్య.. - మృతుడి బంధువుల ఆందోళన..**

**- మూడు గంటలపాటు ధర్నా లింగన్నపేటలో ఉద్రిక్తత**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ప్రేమలో విఫలమై తుడుము శ్రీనాథ్ (24)పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉద్రిక్తత చోటుచేసుకుంది. మృతుడు శ్రీనాథ్ ని కొట్టడం వల్లే మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు మృతుడి బంధువులు ఆరోపిస్తూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. కొట్టిన వ్యక్తి ఇంటి ఎదుట మృతుడి శవంతో బంధువులు గ్రామస్తులు మూడు గంటల పాటు ఆందోళన బైఠాయించారు.శ్రీనాథ్ ఆత్మహత్యకు కారణమైన వారు ఇక్కడికి రావాలంటూ డిమాండ్ చేశారు. అంతకుముందు శవాన్ని కొట్టిన వారి ఇంటి వద్దకు తీసుకువచ్చే క్రమంలో పోలీసులకు మృతిని బంధువులకు వాగ్వాదం జరిగింది గంటకు పైగా పోలీసులతో వారి బంధువులకు వాగ్వాదం చోటు చేసుకోవడంతో గ్రామంలో ఒక్కసారి వాతావరణం వేడెక్కి ఉద్రిక్తతకు దారి తీసింది. ఎట్టకేలకు శ్రీనాథ్ శవాన్ని వాహనంలో కొట్టిన వ్యక్తి ఇంటి వద్దకు



తీసుకువచ్చి ధర్నా చేపట్టారు. ఇదిలా ఉండగా 10న మృతుడు తుడుము శ్రీనివాస్ ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామ సమీపాన పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా శ్రీనివాస్ ను సిద్దిపేటకు తీసుకు వెళ్ళగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా శనివారం సాయంత్రం మృతి చెందాడు. ప్రేమ వ్యవహారమే శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమని మృతుడి బంధువులు ఆరోపిస్తూ ముందుగా శనివారం రాత్రి లింగన్నపేట లో నడిరోడ్డు పై ఆందోళన చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకొని వారిని సముదాయించినప్పటికీ మరుసటి రోజు ఆదివారం రోజున ఆందోళన కొనసాగించారు. ప్రేమించిన అమ్మాయి అన్నతో పాటు అతడి స్నేహితులు నా కొడుకును కొట్టడం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. నా కొడుకు ప్రేమించిన అమ్మాయి తో పాటు కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శ్రీనాథ్ ని కొట్టడం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ కొట్టిన వారి ఇంటి ఎదుట రోడ్డుపై మృతుడి బంధువులు శవంతో బైఠాయించి కూర్చున్నారు. శ్రీనాథ్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో ఇక్కడి నుండి లేచేది లేదని పట్టు బట్టారు. స్థానిక ఎస్సై రామ్మోహన్ ఎంత సముదాయించినా వినకపోవడంతో సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి సిరిసిల్ల సిఐ మొగిలి ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ తంగళ్ళపల్లి ఎల్లారెడ్డిపేట ఎస్సైలు పోలీస్ బలగాలతో లింగన్నపేటకు చేరుకున్నారు. మృతుడు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ సిఐలు చెప్పడంతో వారు శాంతించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**సూర్య కోనరావుపేట**



నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధనీ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుం దని రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ అన్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన చిలుక రవీనా కు 16500వేలు ,మార్యాల శేఖర్ 14 వేల రూపాయల విలువైన చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాగా ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్దిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతూ నిరంతరం వారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. నిరుపేద ప్రజలు అనారోగ్యానికి గురైట్కు ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో సీఎం వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు సీఎం సహాయనిధి పథకం ద్వారా వారిని ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని తెలియజేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతోటి పేదలకు సీఎం సహాయనిధి కింద అనేక మందికి లబ్ది చేకూరుతుందని నిరుపేదలకు అండగా నిలుస్తున్నందుకు గ్రామస్తులు ,లబ్దిదారులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పేంతల శ్రీనివాస్,నాయకులు నరేష్,మానుక సత్యం, సదానందం, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణం వెంకంపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 36 వార్డులోని పోచమ్మ తల్లికి ఆషాడ మాసం బోనాలను వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పోచమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలని,రైతులు,కార్మికులు సంపన్నులు కావాలని, సకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొప్ప దేవయ్య,బైరి ప్రభాకర్,శీలం రాజు,బండారి శ్యామ్ సుందర్, బొడ్డు రాజమల్లు,బండారి వెంకటేశ్వర్లు, గోక దేవయ్య,గోక లక్ష్మీరాజాం, గోక సురేష్, గోక అశోక్,బండారి వెంకటేశం,అగ్గి రాములు, చిచ్చుల కిషన్ ,బండారి తిరుపతి,మిద్దె మల్లేశం,గంగిపెల్లి రాజు,కుల్ల బోజ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పతాంజలి ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**

పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ శిబిరాన్ని తపోవన యోగా కేంద్రం శివనగర్ లో భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు అంకారపు రవి,ప్రధాన కార్యదర్శి గంగ పూర్ణ చందర్,కోశాధికారి ముషం రాజయ్య, శిక్షణ కేంద్రం అధ్యక్షులు మంచే శ్రీనివాస్,సహాయ కులు మదాస్ శ్రీనివాస్,బిఎస్టి జిల్లా ప్రభారి ఎలిగేటి కృష్ణలు జ్యోతీ ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 4వ తేదీ నుండి ఉదయం 5-30 నుండి 6-30 వరకు తపోవన యోగా కేంద్రం శివ నగర్ సిరిసిల్లలో నిర్వహించబడును.ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ కి ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోగలరు.9177014601, 99082 80680.



# కో- ఆపరేటివ్ సొసైటీలో పెట్రోల్, డిజిల్ అమ్మకాలు.

**- ఏర్పాట్లు పూర్తి -ఎల్లుండి పున ప్రారంభం. - మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి,కెడిసిసిబి చెర్మన్ రవీందర్ రావు ల రాక.**

**- సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్న ప్యాక్స్ చైర్మన్లు తిరుపతి రెడ్డి, అనంతరెడ్డి లు**

**సూర్య ఇల్లంతకుంట**

మండల కేంద్రమైన ఇల్లంతకుంట, గాలిపల్లి గ్రామాల్లోని కో -ఆపరేటివ్ సొసైటీ పరధిలో గల పెట్రోల్, డిజిల్ బంకుల పున ప్రారంభనికి అన్ని విధాలా వసుతులతో కూడిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ నెల 17, న లేదా18న (బుధ, గురువారం) మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ,కె డి సి సి బి చైర్మన్ కొండూరి రవీందర్ రావుల చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నట్లుగా సొసైటీ ల చైర్మన్లు రొండ్ల తిరుపతి రెడ్డి, అన్నాడి అనంతరెడ్డి లు తెలిపారు.గతంలో సొసైటీ పరిధిలో పెట్రోల్ బంకులు కన్స్యూమర్ పెట్రోల్, డిజిల్ వాణిజ్య బంకులుగా మారాయి. అప్పుడు కాంజ్యుమర్ గా ఉన్నప్పుడు ఇవి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే పనిచేసేవి.కొంత కాలం వరకు పనిచేసిన తరువాత ఈ పెట్రోల్ బంకులు మూతపడ్డాయి.



పెట్రోల్ కంపెనీ వారు రాయితీ ఇవ్వకపోవడం వల్ల సొసైటీలకు నష్టాలు వచ్చి బంకులు బందు చేశామని ఆయా సొసైటీల పాలకవర్గం తెలిపింది.వాణిజ్య బంకులు గా కావడం తో సొసైటీ పరిధిలోని బంకులు 24 గంటలు సేవలు అందించనున్నాయి. ఇల్లంతకుంట,గాలిపల్లి సొసైటీల పెట్రోల్ పంపులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీ వారు పెట్రోల్ డీజిల్ ఆయిల్ సరఫరా చేయనున్నారు. ఈ పెట్రోల్ బంకులకు కావలసిన అధునాతన సదుపాయాలతో కూడిన నిర్మాణాలు పూర్తి చేశాయి. ఫోటో క్యాబిన్, ఎలక్ట్రికల్ రూమ్, టాయిలెట్స్, జనరేటర్లు నిర్మాణ సదుపాయాలన్నీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. గాలిపల్లిలో ప్యాక్స్ చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి బంకు ఆవరణలో కాంఫౌండ్,రోడ్డు, నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ నిర్మాణం లో ముమ్మరంగా చేపట్టి కొద్ది రోజుల్లోనే పూర్తి చేయించి విద్యుత్ సౌకర్యం కల్పించారు.గాలిపల్లి పరిధి లోని గాలిపల్లి, తాళ్లపల్లి, పత్తికుంటపల్లి, జవారిపేట, నర్సక్కపేట గ్రామాల ప్రజలకు, రైతులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. ఇల్లంతకుంట పరిధిలో జంగారెడ్డిపల్లి, అనంతారం,రహీంఖాన్ పేట, తిప్పపూర్ చుట్టుపక్కల గ్రామల రైతులకు అందుబాటులో ఉంటాయి.బంకు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో గాలిపల్లి పరిధిలో గల చుట్టూ పక్కల గ్రామాల వాహన దారులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రికి వినతిపత్రం

**- మండల బిజెపి నాయకులు అందజేత**

**సూర్య బోయినపల్లి**

కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి బోయిన పల్లి నుండి వేములవాడ వరకు డబల్ నిర్మాణం, బోయిన్పల్లి నుండి బావుపేట వరకు రోడ్డు నిర్మాణం ,బోయి న్పల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు, ఐ మాస్ లైట్స్ లకు నిధులు కేటాయిం చాలని భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించరు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,బిజెపి చొప్పదండి నియోజకవర్గం ఉదారి నరసింహ చారి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లిపరశు రాములు, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమ్మిరిశెట్టి గంగయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి పాళోజి రాజేంద్రప్రసాద్, మెరుపుల గంగాధర్ గౌడ్, బిజెపి నాయకులు కొండ%శీ%



శ్రీనివాస్ రెడ్డి,అన్నమల్ల మోహన్ బాబు, ఇల్లందుల బాలయ్య, మండల కార్యదర్శి నడిగొట్టు, శ్రీనివాస్ శ్రావణ పెల్లి మధు, విజయేందర్ రెడ్డి, కిరణ్, రమేష్, బ్రహ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పై గొంతెత్తేందుకే

# 'రామగుండం రచ్చబండ'

## - ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటాం

## - మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు, సమస్యలపై గొంతెత్తేందుకు 'రామగుండం రచ్చబండ' కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలైనా మహిళలకు గృహలక్ష్మి రూ.2500, రైతు భరోసా రూ.15,000 వేలు, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలకు పెంపు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగలకు జాబ్ క్యాలెండర్ తదతర హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు



బ్లాక్ లను వేలం వేయడం ద్వారా వారికి సింగరేణి పట్ల ఉన్న వ్యతిరేక విధానం తెలిసిపోయిందని, ప్రభుత్వ విధానాలను ఎండగట్టేలా రచ్చబండ కార్యక్రమ తీర్మానాలు ఉంటాయని తెలిపారు. ప్రజల సమస్యల కోసం కొట్లాడింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, తెలంగాణ రాష్ట్ర ప్రజల అక్షాంక్ష అయిన స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఎక్కడ కూడా వెనుకాడేది లేదని, పోలీసు కేసులు, జైలు తమకేమీ కొత్త కాదని స్పష్టం చేశారు. రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని చందర్ పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటానని తెల్పి చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.టి.స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, మాజీ జడ్పీటీసీ అముల నారాయణ, కార్పోరేటర్లు కన్నూరి సతీశ్ కుమార్, కల్వచర్ల కృషి వేణీ భూమయ్య, బాదె అంజలి, అడ్డాల గట్టయ్య, జనగామ కవిత సరోజీనీ నాయకులు జె.వి.రాజు, పర్లపల్లి రవి, మాదాసు రామమూర్తి, జహిద్ పాషా, రాకం వేణు, నారాయణదాసు మారుతి, కౌటం బాబు, చల్లగురుల మెగిళి, పిల్లి రమేష్, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి, మహిళా నాయకురాళ్ళు అనముల కళావతి, ముద్దసాని సంధ్యారెడ్డి, గుంపుల లక్ష్మి, రమ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా బస్ షెల్టర్

## - నర్మాల మానేరు క్యాంపు వద్ద నిరూపయోగంగా ఉన్న బస్ షెల్టర్...

## - పిచ్చి మొక్కలతో నిండిన వైనం.. పట్టించుకోని అధికారులు...

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామం మానేరు క్యాంపు వద్ద బస్ షెల్టర్ నిరుపయోగంగా మారింది. పిచ్చి మొక్కలతో నిండిపోయింది.దీంతో ప్రయాణికులు ఎండా వానలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ఏళ్ల కిందట నిర్మించిన బస్ షెల్టర్ యాచకులకు నివాసాలుగా అసాంఘిక కార్యకలాపాలకు నెలవలుగా మారింది. దీంతో ప్రజలు రాకపోకలు సాగించే సమయంలో దుకాణాలు రోడ్లపై వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వర్షాలు పడే సమయంలో వాహనాల కోసం ఎదురు చూసేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్ షెల్టర్ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. వర్షాకాలం కావడంతో పాములు విష పురుగులు తిరిగే ప్రమాదముంది. అధికారులు స్పందించిపిచ్చి మొక్కలను తొలగించి బస్ షెల్టర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

---

# తెలంగాణా సాంప్రదాయాలకు ప్రతిరూపం పోచమ్మ బోనాలు

## - ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

**5సూర్య జగిత్యాల**

తెలంగాణా సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిరూపం పోచమ్మ తల్లి బోనాలు అని మాజీమంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.ఆషాడ మాస బోనాలు భక్తులు కోరిన వెంటనే కోరిన కోర్కెలు అందించే తల్లి పోచమ్మ అని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పద్మశాలి సేవా సంఘం వాణీ నగర్,శ్రీ లోక మాత పోచమ్మ తల్లి తారకరామ నగర్లో,గోవిందపల్లె వేంకటాద్రి నగర్ కాలని ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి జ్యోతిలు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గ్రామదేవతలను కొలిచి పాడిపంటలతో పాటు అందరూ బాగుండాలని బోనాలు సమర్పించడం ఆనవాయితని పేర్కొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పుళ్లు, కోలాట నృత్యాలు, భక్తి పారవశ్యంతో పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం రాము, దాసరి లావణ్య ప్రవీణ్, కొలగాని సత్యం ప్రేమలత, దేవేందర్ నాయక్, మహిళలు, పద్మశాలి సేవా



సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు,వెంకటాద్రి నగర్ కాలని వాసులు, టీఆర్ నగర్ శ్రీ లోక మాత పోచమ్మ ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

---

# గుండెపోటుతో మృతి చెందిన యువకుడు

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో ఆదివారం మొహర్రం వేడుకలు సందర్భంగా మల్యాల మండల కేంద్రానికి చెందిన బేక్కం లక్ష్మణ్ పులి వేషం వేసి తోటి వారితో నృత్యం చేసి అలసిపోయి తర్వాత ఇంటికి వెళ్లే క్రమంలో ఊపిరి ఆడక పోవడంతో వెంటనే స్థానికులు 108 అంబులెన్సు లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి లోపే మృతి చెందడంతోగ్రామంలో విషాద ఛాయిలు అలుముకున్నాయి మృతుడి కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# రాజన్న సేవలో దేవాదాయశాఖ ట్రిబ్యునల్ చైర్మన్

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం తెలం గాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్ ఎం. వెంకటేశ్వరరావు తన కుటుంబ సమేతంగా స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకొని,స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో చైర్మన్ దంపతులకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా,ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి,స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.వీరి వెంట ఏ ఈ ఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రతాప నవీన్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఆలయ పరిరక్షకులు,అలీ శంకర్ ఆలయ ఇన్స్పెక్టర్ సంకెపల్లి పవన్,ఈవో సిసి ఎడ్ల శివ సాయి,తదితరులు ఉన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎండోమెంట్ హైకోర్టు సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యం పేట ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని సోమవారంఎండోమెంట్ హైకోర్టు సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మహత్యకు పాల్పడబోయిన ఇద్దరు వ్యక్తులను కాపాడిన లేక్ పోలీసులు

## - లేక్ అవుట్ పోస్టు ఎస్సై అర్షం సురేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎల్ ఎం డి డాం లో దూకి ఆత్మహత్యకు పాల్పడబోయిన విద్యానగర్ కు చెందిన చౌడారపు భారతమ్మ (58), చౌడారపు గిరీష్ కుమార్ (34) తల్లి, కుమారున్ని ఆదివారం డాం కట్టపై గస్తీలో ఉన్న లేక్ అవుట్ పోస్టు పోలీసులు కాపా డారని, లేక్ ఎస్సై అర్షం సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కాపాడిన అనంతరం ఆత్మహత్యకు పాల్పడేందుకు గల కారణమేంటని తెలుసుకోగా కుటుంబ కలహాలున్నాయని తెలుపగా వారిని కౌన్సిలింగ్ కొరకు కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు.

# చందపల్లి లో క్షుద్రపూజల కలకలం..

## - గ్రామస్థులు పోలీసులకు సమాచారం

## - పోలీసుల అదుపులో నిందితులు.

**సూర్య-పెద్దపల్లి టౌన్**

అర్ధరాత్రి తర్వాత పెద్దపల్లి లోని చందపల్లిలో కొంతమంది యువకులు క్షుద్ర పూజల సంఘటన కలకలం రేగింది. గ్రామస్థుల సమాచారం తో ఆదివారం తెల్లవారు జామున పోలీసులు వారిని పెద్దపల్లి పోలీసు స్టేషన్ కు తరలించారు. చందపల్లి ఎస్సారెస్పీ ప్రధాన కాలువ సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా గుడారం ఏర్పాటు చేసుకుని అర్ధరాత్రి తర్వాత పూజలు ప్రారంభించారు. అ ప్రాంతంలో పెద్ద గొయ్యి తీసి వారి కార్యకలాపాలు చేపట్టారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. అయితే అక్కడ క్షుద్ర పూజలు గుప్త నిధుల కోసం చేశారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. సాంకేతిక యుగంలో కొందరు అమాయక ప్రజల బలహీనతలను అడ్డుపెట్టుకుని క్షుద్ర పూజల పేరుతో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.



# పోస్టల్ బీమా తో భరోసా...

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పోస్టల్ శాఖ కల్పిస్తున్న ప్రమాద బీమా పెద ప్రజలకు భరోసా కల్పిస్తుంది. అతి తక్కువ ధరలలో ప్రమాద భీమా, ఆరోగ్య భీమా కలిపి కొత్త పాలసీ తీసుకు వచ్చారు పోస్టల్ శాఖవారు. అనుకోని ప్రమాదాల్లో ఎవరైనా చనిపోతే వారిపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి ఎంతో బాధాకరంగా ఉంటుందని, కుటుంబ అవసరాల కోసమే ప్రమాద భీమా ప్రవేశపెట్టింది. పోస్టల్ ప్రమాద భీమాపై చాలామందిలో అవగాహన పెరిగింది. ఈ క్రమంలో భారత ప్రభుత్వం తపాలా శాఖ, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పథకాలను అందుబాటులోకి తెచ్చింది. ఇది కేవలం గ్రామీణ ప్రజలకే కాకుండా పట్టణ ప్రజలకు కూడా వర్తిస్తుంది.




## అందుబాటులో ఉన్న పథకాలు.

పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో తక్కువ ప్రీమియంతో బీమా చేసుకొని ఎక్కువ మొత్తంలో లాభాలు పొందేలా పోస్టల్ శాఖ భీమా పాలసీలు రూపొందించింది. రూ.5 లక్షల నుంచి 15 లక్షల ప్రయోజనంతో తమ కుటుంబాలకు ఎలాంటి లోటు రాకుండా బీమా ప్రయోజనం లభిస్థాయి. తపాలా శాఖ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకుంటే తమపై ఆ ద,ా ం ఎ డి న కుటుంబానికి ఎలాంటి లోటు లేకుండా ఉంటుంది. ఈ పథకానికి 18 సంవత్సరాల పైబడి 65 సంవత్సరాల లోపు వారు అర్హులు. కేవలం రూ. 320 నుండి రూ. 799 లోపు ప్రీమియంతో అందిస్తున్నారు. తపాలా శాఖ, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ అధ్వర్యంలో అందిస్తున్న హెల్త్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ ద్వారా ప్రమాదవశాత్తు మృతి చెందినా, ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం కలిగినా, కాలు, చేయి కోల్పోయినా, పక్షవాతం సంభవించినా బీమా మొత్తం చెల్లిస్తారు. పాలసీదారు ప్రమాదవశాత్తు మరణించిన సంధర్భాల్లో మాత్రమే వారిపై ఆధార పడిన కుటుంబ సభ్యులకు బీమా ప్రయోజనం అందుతుంది. ప్రమాదంలో గాయాలతో ఆస్పత్రిలో చేరితే వైద్య ఖర్చులకు డబ్బులు చెల్లిస్తారు. పాలసీ దారుడు ఏదైనా ప్రమాదంలో మృతి చెందిన, వారి కుటుంబానికి నిర్ధారించిన భీమా మొత్తంతో పాటు, అంత్యక్రియల కొరకు రూ 5000, వారి పిల్లల విద్యా ఖర్చులకు రూ. 1 లక్ష ఇవ్వబడును. ప్రమాదంలో ఎముకలు విరిగితే రూ.25 వేల వరకు పొందవచ్చు. పాలసీ గడువు కాలంలో ఒకసారి ఆరోగ్య తనిఖీ, అపరిమిత టెలి కన్సల్టెన్సీ ప్రయోజనాలు పొందవచ్చు.

**పోస్టల్ భీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి.**

**అరికాల నరేష్, ఇన్స్పెక్టర్, పెద్దపల్లి సబ్ డివిజనల్.**



పోస్టల్ శాఖ, పోస్ట్ పేమెంట్ బ్యాంకు ఆద్వర్యంలో అందిస్తున్న భీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. పథకాల్లో చేరి ప్రమాదవశాత్తు మరణించిన వారిలో ఇప్పటి వరకు పెద్దపల్లి పోస్టల్ డివిజన్ నందు 10 మందికి రూ. 10 లక్షల చొప్పున రూ. 1 కోటి ప్రమాద భీమా సొమ్ము చెల్లించాం. అలాగే 46 మందికి రూ. 17 లక్షల వరకు ఆరోగ్య భీమా సొమ్ముని అందించాం. ప్రజలు ఈ పథకాల్లో చేరితే పోస్టల్ శాఖ ధీమా ఇస్తుంది. వాటిని సద్వినియోగం చేసుకోవాలి.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

సూర్య చిగురుమామిడి....

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. అనారోగ్యాలకు గురై ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం తీసుకున్న పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పేరిట ఆదుకుంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే విద్య, వైద్యం, వ్యవసాయంకె అధిక ప్రాధాన్యతనిస్తుందని ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. మన నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ షాబొద్దీన్, గ్రామశాఖల అధ్యక్షులు వంగ కనకయ్య, ఎనగందుల లక్ష్మణ్, కుత్బుద్దీన్ నాయకులు కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్, చందబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు




## పది రూపాయల నాణెంతో వ్యాపారుల ఇబ్బందులు

సూర్య, హుజురాబాద్

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో పది రూపాయల నాణెం పై నెలకొన్న అపోహలతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్లో వస్తువులు కొన్న వారికి చిల్లర ఇవ్వడానికి పది రూపాయల నాణెం వ్యాపారులు ఇస్తే ప్రజలు, వినియోగదారులు అది చెల్లదని తీసుకోవడం లేదు. పది రూపాయల నోటు తీసుకుంటాము కానీ పది రూపాయల నాణెం మాత్రం తీసుకోమని ఖరాకండిగా చెపుతున్నారు. దీంతో వ్యాపారుల వద్ద పది రూపాయల నాణాలు మిగిలిపోతున్నాయి. తమ వద్ద వస్తువులు కొనుగోలు చేసిన వారికి చిల్లర ఇవ్వడానికి వ్యాపారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఒక్కొక్కసారి 10, 20 రూపాయల నోట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. కరెన్సీ ని ముద్రించే రిజర్వ్ బ్యాంకు రూపొందించిన ఏదైనా చెల్లుతుంది అని వ్యాపారులు చెప్పినప్పటికీ ప్రజలు మాత్రం అపోహతో ససేమిరా అంటున్నారు. వ్యాపారుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రిజర్వ్ బ్యాంకు సైతం పత్రికల్లో 10 రూపాయల నాణెం చెల్లుతుందని ప్రకటనలు ఇచ్చిన ఇంకా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వాటిని విశ్వాసంలోకి తీసుకోవడం లేదు. ప్రజలు 10 రూపాయల నాణెం తీసుకోకపోవడంతో కొంతమంది చిరు వ్యాపారులు తాము కూడా తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. పది రూపాయల నాణెం బ్యాంకులోకి ఇస్తే తిరిగి నోట్లు ఇస్తారు. కానీ బ్యాంకులో నాణే లను నోట్లు గా మార్చుకోవాలంటే వంద 10 రూపాయల నాణాలు తీసుకొని వెళ్లాల్సి ఉంటుంది. అంటే వెయ్యి రూపాయలు అయ్యేంతవరకు ఓపిక పట్టాలి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు వెయ్యి రూపాయలు నిలువ ఉంచాలంటే ఇబ్బంది అని అంటున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పది రూపాయల నాణెం చెల్లుతుందని మరింత ప్రచారంలోకి తీసుకొని రావాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు.

### ప్రజలు తీసుకోవడం లేదు..

**కొమురవెల్లి రాజు**



తమ వద్ద వస్తువులు కొనుగోలు చేసిన వారికి చిల్లర పది రూపాయల నాణెం ఇస్తే తీసుకోవడం లేదని దాంతో తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని హుజురాబాద్ కు చెందిన చిరు వ్యాపారి కొమురవెల్లి రాజు అన్నారు.

## ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ పొన్నం రవిచంద్ర

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బెంగుళూరు సుచిత్ర ఫిలిం సొసైటీ లో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశంలో సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ గా కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అద్యక్షుడు డాక్టర్ పొన్నం రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు FFSSR కార్యదర్శి బి. ఎస్. ఎస్. ప్రకాష్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ప్రకాశ్ రెడ్డి ఎన్నిక పత్రాన్ని రవిచంద్ర కు అందించారు. గత మూడేళ్ళుగా సౌత్ రీజియన్ అసిస్టెంట్ కార్యదర్శిగా వున్న రవిచంద్ర కొన్నేళ్లుగా ఫిల్మ్ సొసైటీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ, అనేక సినీ వ్యాసాలు రాస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ గా, ఫిల్మ్ క్రిటిక్ గా సూపరిచితులైన రవిచంద్ర రాసిన 'ప్రస్థానం' సినీ గ్రంథము ఉత్తమ సినిమా గ్రంథంగా ఎంపికయి నంది అవార్డు సొంతం చేసుకుంది. దాదాపు పదికి పైగా డాక్యుమెంటరీ లు నిర్మించిన రవిచంద్ర బాలీవుడ్ నటులు పైడి జైరాజ్ పై రూపొందించిన డాక్యుమెంటరీ పలు ఇంటర్నేషనల్ వేదికలపై ప్రదర్శించబడి ఆరు అవార్డులను అందుకోగా, ఇటీవలనే వచ్చిన 'సర్దార్ సర్వాయి పాపన్న' డాక్యుమెంటరీ పలువురి ప్రశంశలు పొందింది. రవిచంద్ర ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎంపిక కావడం పట్ల కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి కె. లక్ష్మి గౌతమ్ తో పాటు సంస్థ సభ్యులు, ఫిల్మ్ క్రిటిక్ హెచ్. రమేష్ బాబు, పి. వి. రామ్మోహన రాయుడు, పి. ఎస్. రవీంద్ర, అక్షరయాన్ అద్యక్షురాలు అయినంపూడి శ్రీలక్ష్మి, అన్నవరం దేవేందర్, మాడిశెట్టి గోపాల్, గాజోజు నాగభూషణం, కందుకూరి అంజయ్య, నంది శ్రీనివాస్, గాజుల రవీందర్, కె ఎస్ ఆనంతాచార్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన యుప్ టివి అధినేత

సూర్య, వీణవంక

వీణవంక మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన రాయిశెట్టి భూదమ్మ, కొండ్రా కాంతమ్మ, గెల్లు ప్రదీప్, ఐత రాజమని, దాసారపు కనకమ్మ ల కుటుంబాలను ఆదివారం యుప్ టివి అధినేత పాడి ఉదయ నందన్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన అబ్దుల్ షకీల్ ఇటీవల మరణించగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, మాడుగురి సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి రెడ్డి, అమృత ప్రభాకర్, సమిండ్ల ప్రకాష్, మంతెన శ్రీధర్, దసారపు లోకేష్, చందు, అశోక్, వొరెం అఖిల్, తాళ్లపెల్లి కుమారస్వామి, పాస్తం కుమార్, సిరిగిరి శేఖర్, కోరే రాకేష్, మహంకల్లి రాజు, హరీష్, ధన్ రాజ్, తోట్ల రాకేష్, మధు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి.

- ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు

సూర్య,రాయికల్



రాయికల్ మండలంలోని సింగారావుపేట గ్రామ శివారులో రాయికల్ ఎస్సై టీ.అశోక్ ఆధ్వర్యంలో పోలీసు బృందం దాడి చేసి,ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.రాయికల్ ఎస్సై అశోక్ వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు సింగారావుపేట గ్రామ శివారులో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా,పేకాట శిబిరం పై దాడి చేయగా అందులో నుండి ముగ్గురు వ్యక్తులు పారిపోగా,నలుగురిని పట్టుకొని,వారి వద్ద నుండి 3810/- నగదు సీజ్ చేసి, మొత్తం ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఈ రోడ్లు ఎవరు వేస్తారు?ఆర్&బి అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

సూర్య, సెంటినరీ కాలనీ

పెద్దపల్లి-మంథని ప్రధానరహదారిలోని కల్వచెర్ల-రత్నాపూర్ గ్రామాల వరకు నిర్మించిన ఆర్అండ్ బి రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. కాగా గ్రామాల వద్ద ప్రధాన రహదారిలో రోడ్డు నిర్మాణం మర్చిపోయారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంతర్గత రోడ్లకు వెళ్లే సమయంలో కంకర నిలిచి ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు పక్కన నుండి కిందకి దిగే సమయంలో చాలా మంది వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

